క్లుప్తంగా

సన్మానం

హుజూరాబాద్‌రూరల్: ఆర్టీసీలో అత్యుత్తమ సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన వేల్పుల ప్రభాకర్, విద్యార్థులకు కరాటే నేర్పిస్తున్న భూసారపు బాపురావును పీవీ సేవా సమితి అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ప్రజాసేవ చేసినందుకు సన్మానం చేశామని సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పీవీ సేవా సమితి అలయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు తూము వెంకటరెడ్డి, బత్తుల మనోజ్, డాక్టర్ రామలింగారెడ్డి, తక్కళ్లపల్లి మాధవరావు, బండ సంపత్‌రెడ్డి, పీడీ రాజిరెడ్డి, కర్నెకంటి సదానందం, పాక సతీష్, పోల్సాని శ్రీనివాస్‌రావు, గౌరి శంకర్, శివప్రసాద్‌రావు, చిట్టి కుమార్, ఆకుల సమ్మయ్య, అంబరీశ్, పసుల స్వామి తదితరులు ఉన్నారు.

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్, కాట్నపల్లి గ్రామాలకు ఏడాది లోగా కాలువల ద్వారా నీరందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు, రైతులు సోమవారం గుమ్లాపూర్‌లో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వచ్చే వారం లోపు పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కోలపురి శ్రీకాంత్, కునమల్ల వెంకటయ్య, దుంపల ఐలేందర్, జంపాల ప్రకాశ్, కొత్తూరి సురేశ్, బీసవేని శ్రీనివాస్, మండల మల్లేశం పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది



మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

చిగురుమామిడి: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని, ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని డీసీసీ జిల్లా అధికార ప్రతినిధి, లంబాడిపల్లి మాజీ ఎంపీటీసీ ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. రూ.రెండు లక్షల రుణమాఫీ డబ్బులు 16వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమవుతున్నాయని, రూ.రెండు లక్షలకు పైగా రుణం ఉన్న రైతులు రెండులక్షలకు పైగా ఉన్న రుణం చెల్లిస్తే రెండు లక్షల వరకు మాఫీ అవుతుందని, ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రావాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ అసత్యప్రచారాలతో రైతులు తికమకపడుతూ ఆందోళనకు గురవుతున్నారని, రాజకీయ మనుగడ కోసం విపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విష్రపచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇచ్చిన మాటప్రకారం ప్రభుత్వం ఒక్కోటి నెరవేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

కిటకిటలాడిన బస్టాండ్



శంకరపట్నం: రాఖీపౌర్ణమి సందర్భంగా కేశవపట్నం ఆర్టీసీ బస్టాండ్ సోమవారం ప్రయాణికులతో కిటకిటలాడింది. అక్కా చెల్లెళ్లు అన్నాదమ్ములకు రాఖీలు కట్టేందుకు వివిధ గ్రామాలకు వెళ్లేందుకు కేశవపట్నం బస్టాండ్‌కు చేరుకోగా మహిళలతో ప్రయాణ ప్రాంగణం నిండిపోయింది. మరోవైపు మహిళలు బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేశారు.

చేపల చెరువులు నిర్మించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న రవీందర్

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్ పెద్ద చెరువు శిఖంలో అక్రమంగా చేపల చెరువులు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్ అన్నారు. సోమవారం చిగురుమామిడిలో మాట్లాడారు. చెరువు శిఖంలోని పలు సర్వేనంబర్లలో భూమి లీజుకు తీసుకొని ఇందుర్తికి చెందిన వ్యక్తి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెరువులు నిర్మించడమేగాకుండా ఉచిత చేపపిల్లల పంపిణీ టెండర్లలో పాల్గొని మత్స్యశాఖ అధికారులను మభ్యపెడుతూ సర్వేనెంబర్లు పొందుపర్చాడని, కలెక్టర్ సమగ్ర విచారణ నిర్వహించాలని రవీందర్ కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన కుక్కల మహేశ్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా నాగంపేట గ్రామం వద్ద పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకున్నారని వివరించారు.

హమ్మయ్య... అంతా శుభ్రం

- అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మానకొండూర్
- స్పెషల్ డ్రైవ్ చేపట్టిన అధికారులు
- ఎట్టకేలకు ఊపిరిపీల్చుకున్న గ్రామస్తులు



మురుగుకాలువలో సిల్ట్ తొలగిస్తున్న జేసీబీ



రహదారి వెంట చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

మానకొండూర్: కరీంనగర్ పట్టణాన్ని ఆనుకొని ఉన్న మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో అత్యధిక జనాభా ఉన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల పాలన గడువు ముగియడం, గ్రామ కార్యదర్శి సస్పెండ్ కావడం దాదాపుగా ఒకేసారి అయ్యాయి. నాలుగు నెలల నుంచి గ్రామ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో పారిశుధ్యం లోపించి గ్రామస్తులు అనేక ఇబ్బందులుపడ్డారు. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుండటంతో ఇటీవల అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మండలంలోని వివిధ పంచాయతీల్లోని పారిశుధ్య కార్మికులతో చెత్తాచెదారం తొలగించడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకోనున్నారు.

నాలుగు నెలలు నరకయాతన

గ్రామ కార్యదర్శి నాలుగు నెలల కిందట సస్పెండ్ అయ్యాడు. అప్పటి నుంచి గ్రామానికి పర్మినెంటు గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదు. తాత్కాలికంగా ఇక్కడ విధులు నిర్వహించడానికి గ్రామ కార్యదర్శులు జంకుతున్నారు. దీంతో నాలుగు నెలలుగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణ చేదాటిపోయింది. అసలే వర్షా కాలం లోతట్టు ప్రాంతాల్లో ఊరికి నాలుగు దిక్కుల మురుగునీరు నిలిచి, దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు నరకయాతన అనుభవించారు. అపరిశుభ్రతను కార్మికులు తొలగించేందుకు కూడా సాధ్యం కాలేదు. పైగా ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసింది. ఇటు కార్యదర్శులు అటు ప్రజా ప్రతినిధులు లేక నియోజకవర్గ కేంద్రం అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. గ్రామస్తులు ఎవరికి చెప్పుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. తాజాగా బదిలీల్లో భాగంగా ఎంపీడీవో, ఎంపీవో, అధికారులు, గ్రామకార్యదర్శులుమానకొండూర్‌కు వచ్చారు. ఇక్కడి పరిస్థితిని చూసి పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాల పారిశుధ్య కార్మికులను మండల కేంద్రానికి రప్పించి పనులు చేయించారు. వారం రోజుల పాటు పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. చెత్తాచెదారం తొలగించి మురుగుకాలువలను శుభ్రం చేశారు. దీంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అంతేకాకుండా గ్రామంలోని పలు వీధుల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. దోమల నివారణకు ఫాగింగ్, మురుగుకాలువల్లో ఆయిల్ బాల్స్ వేస్తామని అధికారులు తెలిపారు.



మురుగు కాలువ శుభ్రం చేస్తున్న కార్మికులు

ఇబ్బందులు తొలగినట్టే

మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో పారిశుధ్యం లోపించింది. రోడ్ల వెంబడి చెత్తాచెదారం, మురుగుకాలువలు నిండుకున్నాయి. స్పెషల్ డ్రైవ్‌తో వీధులన్నీ శుభ్రం చేయించాం. ప్రజల ఇబ్బందులు తొలగినట్టే.

– వరలక్ష్మి, ఎంపీడీవో



చొప్పదండి: మార్కండేయ ఆలయంలో సామూహిక జంధ్యం ధారణ



హుజూరాబాద్‌రూరల్: వొడితెల ప్రణవ్‌కు రాఖీ కడుతున్న ఆలేటి సుశీల

ఆడబిడ్డలు ఇళ్లు చేరే | అన్నదమ్ములు మురిసిపోయే

ఘనంగా రాఖీపౌర్ణమి

చొప్పదండి/మానకొండూర్/హుజూరాబాద్‌రూరల్/చిగురుమామిడి/జమ్మికుంట/రామడుగు/ఇల్లందకుంట/: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో సోమవారం రాఖీపౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెల్లు అన్నాదమ్ములకు రాఖీలు కట్టారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. స్కూల్, కాలేజీల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. రాఖీ సెంటర్లు, స్వీట్‌షాపులు, బస్టాండ్లు మహిళలతో కిటకిటలాడాయి. చొప్పదండిలోని మార్కండేయ ఆలయంలో సామూహిక యజ్ఞోపవీత ధారణ నిర్వహించారు. రామడుగు మండలం వెదిర, రామడుగు, గోపాల్‌రావుపేటలో పద్మశాలీలు నూలుపౌర్ణమి సందర్భంగా మగ్గంపై వస్త్రం నేస్తూ ఊరేగింపు నిర్వహించారు. సింగాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ హుజూ రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌కు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, మండలాధ్యక్షురాలు లావణ్య రాఖీలు కట్టారు.



రామడుగు: వెదిరలో నూలు పౌర్ణమి వేడుకలు



మానకొండూర్: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క



జమ్మికుంటలో...



ఇల్లందకుంట: రాఖీలు కట్టుకుంటున్న కేజీబీవీ విద్యార్థినులు, టీచర్లు



చిగురుమామిడి: రేకొండలో...

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



చిగురుమామిడి మండలం రేకొండలో ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న సామాజికవేత్త శ్రీనివాస్



చొప్పదండి: కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

చొప్పదండి: పట్టణంలో ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్, సభ్యులు నరేశ్, కిషోర్, శ్యామ్, శ్రీనివాస్, మహేశ్, విశ్వమోహన్, శేఖర్, మహేశ్ పాల్గొన్నారు.

జమ్మికుంట: జమ్మికుంట ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుకున్నారు. శ్రీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, పేదలను అన్నదానం నిర్వహించారు. ఫొటో గ్రాఫర్స్ కమిటీ అధ్యక్షుడు చిన్నింటి నాగేందర్, గౌరవ అధ్యక్షులు శివన్న, బీకె వెంకన్న, ముఖ్య సలహాదారులు రచ్చ గణేశ్, సంగ అశోక్, ఉపాధ్యక్షుడు అజాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్, కార్యదర్శి రవి, కోక్కుల దేవేందర్, శ్రీరాములు, ఉపేందర్, దేవరకొండ హరీష్, సునీల్, రఫీ, రాజనర్సింహ సభ్యులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక శ్రీనివాస్‌తో కలిసి కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి యాకుబ్‌అలీ, కోశాధికారి ప్రసాద్,ఉపాధ్యక్షుడు రాజేష్, రమేష్, చిరంజీవి, శ్రీధర్,రాజేష్, అంజాద్ రసూల్‌ఖాన్, నందు, అశోక్ పాల్గొన్నారు.

చిగురుమామిడి: వెయ్యి మాటలను ఒక్క ఫొటోతో చెప్పవచ్చని అలాంటి అద్భుతమైన కళ ఫొటోగ్రఫీకే ఉందని సామాజిక వేత్త శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రేకొండలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ...మనిషి జీవితం ఫొటోగ్రఫీకి విడదీయని బంధం ఉందని, ఫొటోగ్రాఫర్స్ నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పురోభివృద్ధి సాధించాలన్నారు. తాజా మాజీ ఎంపీటీసీ సంధ్య, శ్రీనివాస్, తిరుపతి, అజయ్, రాజు, రమేష్ పలువురు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో కేక్‌కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్లర్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లర్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్లర్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లర్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్లర్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్లర్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు



శంకరపట్నం: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మండలంలోని తాడికల్ శివారులో ఒకవైపు నుంచి వాహనాలు వెళ్లేలా ఏర్పాటు చేశారు. వన్‌వే ఇరుకుగా, మట్టిరోడ్డుకావడంతో దుమ్ములేస్తోంది. వాహనాలు కనిపించడంలేదని, కళ్లల్లో దుమ్ముపడుతోందని, ప్రమాదాల బారినపడుతున్నామని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, దుమ్ము లేవకుండా కనీసం నీరు చల్లించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి,
కృష్ణారెడ్డి, ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ సెల్ 89199 99812

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 87901 44227

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ సబ్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు గుండి ఏడీఈ ఇ.సత్యనారాయణ తెలిపారు. ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సీజీఆర్ఎఫ్–1 లోకల్ కోర్టు నిర్వహిస్తామని, విద్యుత్ పునరుద్ధరణ, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, వాడకం కంటే బిల్లు ఎక్కువ రావడం, సర్వీసుల రద్దు, కేటగిరీల మార్పు మొదలగు వాటికి సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఆర్నకొండ, చొప్పదండి, గుండి, ఆచంపల్లి, గంగాధర సెక్షన్‌లోని విద్యుత్ వినియోగదారులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విజయవంతం చేయండి

వీణవంక: కల్వల ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేస్తూ 24న మండల కేంద్రంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రాజెక్టుకు గండిపడి రెండేళ్లు గడుస్తున్నా నేటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఆయకట్టు రైతులు, ప్రజలు, నాయకులు ధర్నాకు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా కార్యదర్శి నరసింహారాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేశ్, ప్రధాన కార్యదర్శి సదానందం, లింగారెడ్డి గోవిందరెడ్డి, శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, ఎల్లాగౌడ్, శ్రీనివాస్, అజయ్, నవీన్, హరీశ్ పాల్గొన్నారు.

చొప్పదండి: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ 21న నిర్వహించే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. కోర్టు నిర్ణయాల్లో రాజకీయ జోక్యంను నిరసిస్తూ బంద్ నిర్వహిస్తున్నామని చొప్పదండి పట్టణంలోని వ్యాపార, వాణిజ్య రంగాలు, విద్యా, ఇతర సంస్థల యజమానులు సహకరించాలని కోరారు. రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ సాధ్యం కాదని తెలిసినా జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో యశోద రాజయ్య, కళ్లె రాజు, శ్రీనివాస్, వినయ్, అజయ్, శేఖర్ పాల్గొన్నారు.

- **డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలి**

కరీంనగర్: అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని, లేకుంటే పేదలతో ఇళ్లు ఆక్రమిస్తామని సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. సోమవారం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో పద్మనగర్, చింతకుంట శివారులో నిర్మించిన ఇళ్లను సందర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ ఇందిరమ్మ ఇళ్లు అగ్గిపెట్టె అంత ఉన్నాయి మేము అధికారంలోకి వస్తే డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇళ్లు కేటాయించలేదని అన్నారు. రెండేళ్ల క్రితం చింతకుంట శివారులోనిర్మించిన 666 ఇళ్లు 90శాతం పూర్తయ్యాయని, చిన్నచిన్న కారణాలతో పేదలకు కేటాయించలేక పోయారని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లపై దృష్టి పెట్టి తక్షణమే పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించాలని, లేదంటే పేదలను సమీకరించి ఆక్రమిస్తామని హెచ్చరించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కరీంనగర్ జిల్లా: 9951602933, 9951602958, 9951602824

Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899